

2

## రైతుల కోసం సింగూర్ నీటి విడుదలకు విజ్ఞప్తి

హెచ్ఆర్సీని ఆశ్రయించిన మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి

## సింగూర్ నీటిపై హెచ్ఆర్సీ కీలక ఆదేశాలు

- ఫలించిన మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మ దేవేందర్ రెడ్డి కృషి
- రైతుల పక్షాన బీఆర్ఎస్ పోరాటం ఫలితం
- హెచ్ఆర్సీ కమిషనర్ కు కృతజ్ఞతలు తెలిపిన పద్మ దేవేందర్ రెడ్డి

2


www.siridaily.com

RNI TG TEL/ 26/A0381

# సిరి

People's Voice వార్తపత్రిక

బుధవారం
08-04-2026

సంపుటి (Volume) : 2
సంచిక (Issue) 107

MEDAK, SANGAREDDY, SIDDIPET

పేజీలు : 4














అక్రమ షెడ్ల జోరు..
పట్టించుకోని సర్కారు!

# గడ్డపోతారం.. అక్రమ షెడ్లకు నిలయం!

**అధికారుల కళ్లుగప్పి భారీ నిర్మాణాలు**

- 15 భారీ షెడ్లు నిర్మించిన అక్రమార్కులు
- అనుమతి లేని నిర్మాణాలు.. నిబంధనలకు తూట్లు
- పట్టించుకోని హెచ్ఎండీఏ సిబ్బంది
- పంచాయతీ అనుమతి ఉందంటూ యాజమాన్యం బుకాయింపు

3

**పీసీబీ, ఫైర్ అధికారుల జాడెక్కడ ?**

**టౌన్ ప్లానింగ్ అధికారులే లేరంట**


అక్రమార్కులకు అడ్డూఅదుపు లేకుండా పోతుంది.. ఉమ్మడి జిన్నారం మండలంలో అక్రమ షెడ్ల సామ్రాజ్యం ఇష్టారీతిగా పెరిగిపోతుంది. ఎక్కడ పడితే అక్కడ నిబంధనలకు విరుద్ధంగా... ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమార్కులు తమ షెడ్ల సామ్రాజ్యాన్ని విస్తరిస్తున్నారు. వావిలాలలో అక్రమ షెడ్ల నిర్మాణంపై సిరి వెలుగులోకి తీసుకురాగా తాజాగా గడ్డపోతారంలో భారీ స్థాయిలో అక్రమ షెడ్లు వెలిశాయి. ఇక్కడ విచిత్రమైన విషయం ఏమిటంటే అధికారుల కళ్ళముందే ఈ దందా కొనసాగుతున్నా చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు. అక్రమార్కుల వెనుక అధికారుల అండాదండా మెండుగా ఉన్నట్లు స్పష్టమవుతోంది. ఎవరైనా ఫిర్యాదు చేస్తే అక్రమార్కుల నుండి కాసులు దండుకొని వారికి అభయహస్తం అందిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇందులో ట్విస్టు ఏమిటంటే ఉన్నతాధికారులు సైతం సహాయ సహకారాలు అందిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం.

జిన్నారం, (సిరిన్యూస్)

## ఆ రోడ్డుపై ప్రయాణం నరకమే !

- నస్తీపూర్ గ్రామానికి 'గుంతల' కష్టాలు
- నాసిరకం నిర్మాణంతో కంకర తేలిన రోడ్డు
- భారీ వాహనాల రాకపోకలతో ధ్వంసం
- రోడ్డు వెళ్లాలంటేనే భయపడుతున్న గ్రామస్తులు
- పట్టించుకోని అధికారులు
- భారీ వాహనాలను నియంత్రించి..
- రోడ్డు మరమ్మతు చేపించాలని డిమాండ్

4





## పటాన్‌చెరు జీహెచ్ఎంసీ కంపు..కంపు!

కార్యాలయంలో టాయిలెట్ల నిర్వహణ దారుణం

- పైప్‌లైన్‌లు జామ్.. కుండీల్లో మురుగు నీరు
- ముక్కుపుటాలు అదిరే దుర్వాసనతో సిబ్బంది పనులు
- పారిశుద్ధ్యం తొలగించే కార్యాలయంలోనే ఇలాంటి దుస్థితి
- అధికారుల నిర్లక్ష్యానికి నిలువుటద్దం

4

"ఇంటి ముందే చెత్త ఉంటే..ఊరంతా శుభ్రం ఎలా అవుతుంది" అన్న సామెతను తలపించేలా పటాన్‌చెరు జీహెచ్ఎంసీ సర్కిల్-46 కార్యాలయంలో టాయిలెట్ల పరిస్థితి అత్యంత దయనీయంగా మారింది. పైప్‌లైన్‌లు పూర్తిగా జామ్ కావడంతో టాయిలెట్ కుండీల్లో మురుగు నీరు నిల్వ ఉండి తీవ్ర దుర్వాసన వ్యాపిస్తోంది. కార్యాలయంలో పనిచేసే సిబ్బంది, పనుల నిమిత్తం వచ్చే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కార్యాలయంలో ఉన్న రెండు టాయిలెట్లు కూడా నిర్వహణ లేకపోవడంతో ఉపయోగించలేని స్థితికి చేరుకున్నాయి. పైప్‌లైన్లు మూసుకుపోవడంతో టాయిలెట్ కుండీలు నిండిపోయి కార్యాలయం మొత్తం అసహ్యకర దుర్వాసనతో నిండిపోతోందని సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

- రామచంద్రపురం, (సిరిన్యూస్)

# రైతుల కోసం సింగూర్ నీటి విడుదలకు విజ్ఞప్తి

### హెచ్ఆర్సీని ఆశ్రయించిన మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడి

**మెదక్ ప్రతినిధి,ఏప్రిల్07(సిరి న్యూస్)** మెదక్ జిల్లా రైతులకు సాగునీరు అందించాలన్న డిమాండ్‌తో మాజీ డిప్యూటీ స్పీకర్, మెదక్ జిల్లా పార్టీ అధ్యక్షురాలు యం. పద్మ దేవేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డి, రైతులతో కలిసి మంగళవారం తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల సంఘం (హెచ్ఆర్సీ) కమిషనర్‌ను ఆశ్రయించారు. సింగూర్ ప్రాజెక్ట్ నుండి నీటిని విడుదల చేసి పంటలను కాపాడాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పద్మా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ..బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో పదేళ్ల పాటు రైతులకు సమృద్ధిగా సాగు నీరు అందించామని, సింగూర్ జలాలను మెదక్ జిల్లాకు అంకితం చేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌దేనని మాజీ పేర్కొన్నారు.రైతుల సంక్షే మమే లక్ష్యంగా తీసుకున్న చర్యల వల్ల మెదక్ జిల్లాలో వ్యవసాయం అభివృద్ధి చెందిందని, సింగూర్ నీటి వినియోగంతో వేలాది ఎకరాలు సాగులోకి వచ్చాయని వివరించారు. ప్రస్తుతం రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను దృష్టిలో ఉంచుకుని వెంటనే నీటి విడుదలకు చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.ఘణపూర్ ఆయకట్టు పరిధిలో పంటలు వేసిన రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రస్తుతం పంటలు పొట్ట దశలో ఉండగా, నీటి కొరత కారణంగా ఎండిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఆలస్యంగా క్రాప్ హాలిడే ప్రకటించడంతో రైతులు నష్టపోయారని విమర్శించారు. పంట చేతికి వచ్చే కీలక సమయంలో కనీసం ఒక తడి నీరు అందిస్తే పంట నిలబడే అవకాశం ఉందని పేర్కొన్నారు. రైతుల నష్టాన్ని నివారించేందుకు సింగూర్ ప్రాజెక్ట్ నుంచి ఘణపురం ఆనకట్టకు అత్యవసరంగా 0.3 టీఎంసీ నీటిని విడుదల చేయాలని హెచ్ఆర్సీ కమిషనర్‌ను కోరారు.





ఈ నీటి విడుదలతో ఎంఎన్, ఎఫ్ఎన్ కాలువల కింద ఉన్న పాపన్నపేట, కొల్చారం, హవేళి ఘణాపూర్, మెదక్ మండలాల రైతులకు ప్రయోజనం కలుగుతుందని వివరించారు. రైతుల అత్యవసర పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని రెండు రోజుల్లోపు నీటి విడుదలకు ఆదేశాలు ఇవ్వాలని కమిషనర్‌ను విజ్ఞప్తి చేశారు.వీరి వెంట మాజీ జడ్పీ ఉపాధ్యక్షురాలు యం. లావణ్య రెడ్డి, కొడుపాక సర్పంచ్ కాశినాథ్ రావు, ఎంకేపల్లి మాజీ సర్పంచ్ బద్రి మల్లేశం తదితరులు, అలాగే కొడుపాక, ఎంకేపల్లి, నాగ్సాన్‌పల్లి, గాజులగూడెం, చిత్రియల్ గ్రామాల రైతులు ఉన్నారు.

### సింగూర్ నీటి విడుదలపై హెచ్ఆర్సీ సానుకూల స్పందన..

మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మదేవేందర్ రెడ్డి, రైతుల వినతిపై హెచ్ఆర్సీ కమిషనర్ సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. సింగూర్ నుంచి రైతులకు నీరు విడుదలయ్యేలా సంబంధిత అధికారులతో చర్చించి తగిన సిఫారసులు చేస్తానని హామీ ఇచ్చారు. త్వరలోనే ఈ విషయంపై స్పష్టమైన సమాచారం అందిస్తానని కమిషనర్ తెలిపారు.





## సింగూర్ నీటిపై హెచ్ఆర్సీ కీలక ఆదేశాలు

- ఫలించిన మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మ దేవేందర్ రెడ్డి కృషి
- రైతుల పక్షాన బిఆర్ఎస్ పోరాటం ఫలితం
- హెచ్ఆర్సీ కమిషనర్ కు కృతజ్ఞతలు తెలిపిన పద్మ దేవేందర్ రెడ్డి

**మెదక్ ప్రతినిధి,ఏప్రిల్ 07(సిరి న్యూస్)** సింగూర్ నీటి సమస్యపై తెలంగాణ హ్యూమన్ రైట్స్ కమిషన్ (హెచ్ఆర్సీ) కీలక ఆదేశాలు జారీ చేసింది.గణపూర్ ఆయాకట్ట పరిధిలోని రైతులకు సాగునీరు అందించేందుకు సింగూర్ ప్రాజెక్ట్ నుంచి 0.30 టీఎంసీ నీటిని 12 రోజుల పాటు విడుదల చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి సిఫార్సు చేసింది.ఈ విషయంపై మాజీ డిప్యూటీ స్పీకర్ బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు యం.పద్మ దేవేందర్ రెడ్డి రైతులతో కలిసి నిన్న జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్‌ను కలిసి వినతి పత్రం సమర్పించారు. అనంతరం నేడు హెచ్ఆర్సీని ఆశ్రయించి రైతుల నీటి సమస్యను కమిషన్ చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. రైతుల ఇబ్బందులను వివరించడంతో స్పందించిన హెచ్ఆర్సీ వెంటనే చర్యలు చేపట్టింది.ఫిర్యాదులను పరిశీలించిన కమిషన్, ప్రస్తుతం పంటలు చివరి దశలో ఉండగా నీటి కొరతతో ఎండిపోతున్న పరిస్థితిని గమనించింది. సుమారు 20 వేల ఎకరాల్లో వరి పంట కోతకు సిద్ధంగా ఉండగా, నీరు అందకపోతే రైతులకు భారీ నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని పేర్కొంది.రైతులు విత్తనాలు, ఎరువులు, కూలీలపై భారీగా ఖర్చు పెట్టారని, ఈ దశలో నీరు అందకపోతే తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఉంటుందని హెచ్ఆర్సీ అభిప్రాయపడింది.ఇప్పటికే మూడు విడతల్లో 0.90 టీఎంసీ నీరు విడుదల కాగా, చివరి విడతగా 0.30 టీఎంసీ మాత్రమే మిగిలి ఉందని కమిషన్ వెల్లడించింది. సింగూర్ రిజర్వాయర్‌లో ప్రస్తుతం 7.39 టీఎంసీ నీరు అందుబాటులో ఉండటంతో వెంటనే విడుదల చేయాల్సిన అవసరం ఉందని సూచించింది.రైతుల పంటలను కాపాడేందుకు తక్షణ చర్యగా నీటి విడుదల ప్రారంభించాలని ఆదేశించిన హెచ్ఆర్సీ, ఈ అంశంపై తీసుకున్న చర్యలపై ఏప్రిల్ 30లోపు నివేదిక సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించింది

## అనారోగ్యంతో చికిత్స పొందుతూ బీఆర్ఎస్ నేత మృతి

**కొల్చారం ఏప్రిల్ 7 (సిరి న్యూస్)** మండల కేంద్రమైన కొల్చారం గ్రామానికి చెందిన సీనియర్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు ముత్యం ప్రవీణ్ కుమార్ గుప్తా 48 గత కొంతకాలంగా నా ఆరోగ్యంతో చికిత్స పొందుతూ హైదరాబాద్ నిమ్స్ హాస్పటల్లో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డికి అత్యంత ఆప్తుడుగా ఉంటూ కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీలో గణనీయమైన సేవలను అందించారు ఏ పార్టీ ఉన్న చిరుగా పనిచేస్తూ పార్టీలకు అతీతంగా ప్రజలందరికీ దగ్గరి బంధువుగా చూడు నీడలా ఉంటూ అర్ధాంతరంగా తెలుగు చాలించడం పట్ల కొల్చారం మండల వ్యాప్తంగా మండల కేంద్రమైన కొల్చారంలో విషాదశాలు అనుముకున్నాయి ప్రవీణ్ కు భార్య కీర్తి ఇద్దరు కుమారులు ఉన్నట్లు ప్రవీణ్ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు.



## పెట్రోల్ పోసుకొని వ్యక్తి ఆత్మహత్య

**హత్నూర, ఏప్రిల్ 07,(సిరి న్యూస్):** వ్యక్తి పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వివరాలకు వెళితే సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం దౌల్తాబాద్ గ్రామంలోని అంబేద్కర్ చౌరస్తా తెలంగాణ తల్లి విగ్రహం వద్ద మంగళవారం సాయంత్రం నవాబ్ పేట గ్రామానికి చెందిన ఎర్రోళ్ల లక్ష్మీనారాయణ తండ్రి గంగయ్య 30 పెట్రోల్ పోసుకొని తనకు తానే నిప్పు అంటించుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సంఘటన స్థలంలోనే అతను పూర్తిగా కాలిపోయి నట్లు తెలుస్తోంది.గమనించిన స్థానికులు వెంటనే సహాయం చేసేందుకు ప్రయత్నించినప్పటికీ అప్పటికే పరిస్థితి అదుపు తప్పినట్లు తెలిపారు. ఇదే సమయంలో అంబులెన్స్ మరో అత్యవసర కేసుకు వెళ్లి ఉండడంతో బాధితుడికి తక్షణ వైద్య సహాయం అందకపోవడం దురదృష్టకరమని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేట్ అంబులెన్స్ వచ్చి ఆసుపత్రికి తీసుకెళ్లింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.






# గడ్డపోతారం.. అక్రమ షెడ్లకు నిలయం!



## అధికారుల కళ్లుగప్పి భారీ నిర్మాణాలు

- 15 భారీ షెడ్లు నిర్మించిన అక్రమార్కులు
- అనుమతి లేని నిర్మాణాలు.. నిబంధనలకు తూట్లు
- పట్టించుకోని హెచ్ఎండీఏ సిబ్బంది
- పంచాయతీ అనుమతి ఉందంటూ యాజమాన్యం బుకాయింపు
- పీసీబీ, ఫైర్ అధికారుల జాడెక్కడ ?
- టౌన్ ప్లానింగ్ అధికారులే లేరంట

**జిన్నారం, ఏప్రిల్ 7 (సిరిన్యూస్):** గడ్డపోతారం పురపాలిక పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా షెడ్ల నిర్మాణం విచ్చలవిడిగా సాగుతోంది. ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి, ఎలాంటి అనుమతులు లేకుండా భారీ ఎత్తున షెడ్లు వెలుస్తున్నాయి. క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాల్సిన అధికారులు కళ్లున్నా చూడలేని స్థితిలో ఉన్నారా? లేక చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారా? అన్న అనుమానాలు స్థానికులలో వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా గడ్డపోతారంలో దాదాపు 15 భారీ షెడ్లు వెలవడమే అధికారుల నిర్లక్ష్యానికి సజీవ సాక్ష్యంగా నిలుస్తోంది.

### పాత అనుమతులతో కొత్త నాటకాలు

హెచ్ఎండీఏ నిబంధనలను ఏమాత్రం లెక్కచేయకుండా పాత పంచాయతీ అనుమతులు ఉన్నాయంటూ యాజమాన్యాలు బుకాయిస్తూ నిర్మాణాలు చేపడుతున్నాయి. సుమారు 500 గజాల నుండి 2000 గజాల వరకు భారీ విస్తీర్ణంలో ఈ షెడ్లను నిర్మిస్తున్నారు. తద్వారా పురపాలికకు రావాల్సిన భారీ ఆదాయానికి అక్రమార్కులు గండి కొడుతున్నారు. అనుమతుల విషయంలో కొత్త ట్విస్టులు ఇస్తూ, అధికారుల హెచ్చరికలను సైతం బేఖాతరు చేస్తూ యాజమాన్యాలు దూకుడుగా ముందుకు వెళ్తున్నాయి.



### గాలిలో భద్రతా ప్రమాణాలు...

ఒక ఫ్యాక్టరీ లేదా గోదాము నిర్మించాలంటే కాలుష్య నియంత్రణ మండలి మరియు అగ్నిమాపక శాఖ నుండి ముందస్తు అనుమతులు తప్పనిసరి. కానీ ఇక్కడ అవేవీ లేకుండానే గోదాములను నిర్మించి, అందులో ప్రమాదకర రసాయనాలను నిల్వ చేస్తున్నారు. మండే స్వభావం గల మరియు విషపూరితమైన కెమికల్స్‌ను జనావాసాల మధ్య నింపి ఉంచడం పట్ల స్థానిక ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. ఏదైనా ప్రమాదం జరిగితే ప్రాణనష్టం భారీగా ఉండే అవకాశం ఉందని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### అధికారుల నిలువెత్తు నిర్లక్ష్యం...

తమ కళ్ల ముందే భారీ గోదాములు వెలుస్తున్నా కనీసం ఆ సమాచారమే తమకు తెలియదని అధికారులు సమాధానం చెప్పడం విస్మయానికి గురిచేస్తోంది. క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాల్సిన రెవెన్యూ, మున్సిపల్ యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుండటం వెనుక రాజకీయ నాయకుల అండదండలు లేదా భారీ స్థాయిలో అవినీతి హస్తం ఉండొచ్చని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఏసీ గదులకే పరిమితమైన అధికారులు ఫిర్యాదులు వస్తే తప్ప బయటకు కదలకపోవడం వల్లనే అక్రమార్కులు రాత్రికి రాత్రే షెడ్లు నిర్మించి అక్రమ దందాను సాగిస్తున్నారని పలువురు చర్చించుకుంటున్నారు.

### తక్షణ చర్యలకు గ్రామస్తుల డిమాండ్

ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి అక్రమంగా నిర్మిస్తున్న ఈ షెడ్లపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గడ్డపోతారం గ్రామస్తులు, కాలనీ వాసులు డిమాండ్ చేస్తున్నారు. ప్రమాదకర రసాయనాల గోదాములను జనావాసాల నుండి తొలగించి, నిబంధనలు ఉల్లంఘించిన యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

### టౌన్ ప్లానింగ్ అధికారులే లేరంట...

**అక్రమ నిర్మాణాలపై కన్ను వేసి పర్యవేక్షించ◌ాల్సిన టౌన్ ప్లానింగ్ అధికారుల విభాగం పనిచేస్తుందా అంటే లేదనే సమాధానాలు వస్తున్నాయి. అసలు గడ్డపోతారం మున్సిపాలిటీలో ఆ విభాగం అధికారులే లేరనేది నగ్నసత్యం. ఇదే విషయమై అధికారులను సిరి ప్రశ్నించగా టౌన్ ప్లానింగ్ అధికారులు లేరని సమాధానం ఇస్తున్నారు.**




# పటాన్‌చెరు జీహెచ్ఎంసీ కంపు..కంపు!




## కార్యాలయంలో టాయిలెట్ల నిర్వహణ దారుణం

- పైప్‌లైన్‌లు జామ్.. కుండీల్లో మురుగు నీరు
- ముక్కుపుటాలు అదిరే దుర్వాసనతో సిబ్బంది పనులు
- పారిశుధ్యం తొలగించే కార్యాలయంలోనే ఇలాంటి దుస్థితి
- అధికారుల నిర్లక్ష్యానికి నిలువుటద్దం


**రామచంద్రపురం, ఏప్రిల్ 7 (సిరిన్యూస్):** "ఇంటి ముందే చెత్త ఉంటే...ఊరంతా శుభ్రం ఎలా అవుతుంది" అన్న సామెతను తలపించేలా పటాన్‌చెరు జీహెచ్ఎంసీ సర్కిల్-46 కార్యాలయంలో టాయిలెట్ల పరిస్థితి అత్యంత దయనీయంగా మారింది. పైప్‌లైన్‌లు పూర్తిగా జామ్ కావడంతో టాయిలెట్ కుండీల్లో మురుగు నీరు నిల్వ ఉండి తీవ్ర దుర్వాసన వ్యాపిస్తోంది. కార్యాలయంలో పనిచేసే సిబ్బంది, పనుల నిమిత్తం వచ్చే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కార్యాలయంలో ఉన్న రెండు టాయిలెట్లు కూడా నిర్వహణ లేకపోవడంతో ఉపయోగించలేని స్థితికి చేరుకున్నాయి. పైప్‌లైన్లు మూసుకుపోవడంతో టాయిలెట్ కుండీలు నిండిపోయి కార్యాలయం మొత్తం అసహ్యకర దుర్వాసనతో నిండిపోతోందని సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతిరోజూ పెద్ద సంఖ్యలో ప్రజలు వచ్చే ప్రభుత్వ కార్యాలయంలో ఇలాంటి పరిస్థితులు నెలకొనడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా మారిందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన కల్పించాల్సిన జీహెచ్ఎంసీ కార్యాలయంలోనే ఇలాంటి పరిస్థితులు ఉండటం ఆశ్చర్యానికి గురిచేస్తోంది. "జీహెచ్ఎంసీ కార్యాలయంలోనే టాయిలెట్లు ఈ స్థాయిలో ఉంటే... బయట పరిస్థితి ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు" అంటూ సిబ్బంది, ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పైప్‌లైన్‌లను వెంటనే మరమ్మతు చేసి, టాయిలెట్లను శుభ్రపరచాలని సిబ్బంది, ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. లేకపోతే కార్యాలయంలో పని చేయడం కూడా కష్టమవుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



# ఆ రోడ్డుపై ప్రయాణం నరకమే!



- నస్తీపూర్ గ్రామానికి 'గుంతల' కష్టాలు
- నాసిరకం నిర్మాణంతో కంకర తేలిన రోడ్డు
- భారీ వాహనాల రాకపోకలతో ధ్వంసం
- రోడ్డు వెళ్లాలంటేనే భయపడుతున్న గ్రామస్తులు
- పట్టించుకోని అధికారులు
- భారీ వాహనాలను నియంత్రించి..
- రోడ్డు మరమ్మతు చేపించాలని డిమాండ్

**హత్నూర, ఏప్రిల్ 07 (సిరి న్యూస్):** అధికారులు పట్టించుకోకపోతే ఏ గ్రామానికైనా కష్టాలు తప్పవు అనడానికి నస్తీపూర్ గ్రామ ప్రధాన రహదారి ఒక ఉదాహరణ. గ్రామస్తుల చిరకాల స్వప్నమైన రోడ్డు నేడు గుంతలమయంగా మారి, ప్రమాదాలకు నిలయంగా మారింది. ఇది కేవలం భారీ వాహనాల రాకపోకల వల్ల జరిగిన నష్టం కాదని, అధికారుల పర్యవేక్షణా లోపం, కాంట్రాక్టర్ల నాణ్యతా లోపం కూడా కారణమని స్పష్టంగా తెలుస్తోంది. గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి ఎక్కడికక్కడ సిమెంటు లేచిపోయి, కంకర తేలి, లోతైన గుంతలతో నిండిపోయింది. దీంతో ఆ రోడ్డున వెళ్లే గ్రామస్తులు నిత్యం నరకయాతన అనుభవిస్తున్నారు. ముఖ్యంగా చిన్న పిల్లలు, వృద్ధులు ఈ రోడ్డుపై ప్రయాణించడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షాకాలంలో అయితే ఈ గుంతల్లో నీరు చేరి ప్రమాదాలు మరింత పెరుగుతాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### భారీ వాహనాల రాకతో ధ్వంసమైన రోడ్డు

ఈ రోడ్డు దెబ్బతినడానికి ప్రధాన కారణం గ్రామంలోకి భారీ వాహనాలు రావడం. నిబంధనలకు విరుద్ధంగా, సామర్థ్యానికి మించిన బరువుతో తిరుగుతున్న భారీ వాహనాల వల్ల సిమెంటు రోడ్డు నాణ్యత కోల్పోయి, గుంతలమయంగా మారింది. ఈ వాహనాల రాకపోకలను నియంత్రించడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారు. ఈ దారి గుండా ప్రయాణించే ద్విచక్ర వాహనదారులు, ఆటో డ్రైవర్లు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గుంతల వల్ల వాహనాలు తరచుగా రిపేర్లకు వస్తుండటంతో వారిపై ఆర్థిక భారం పెరుగుతోంది.

